# కన్నుల పండువగా భద్రాద్రి రామయ్య కళ్యాణం



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 48




# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 31, మార్చి 2023 8 పేజీలు




## శోభాయమానంగా శ్రీరాముని శోభయాత్ర

- కన్నుల పండువగా సాగిన శ్రీరాముని విగ్రహ శోభయాత్ర
- శ్రీరాముని నామస్మరణతో మారుమ్రోగిన పురవీధులు
- శోభాయత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న హిందూవాహిని నాయకులు, యువకులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా కేంద్రంలో హిందూవాహిని ఆధ్వర్యంలో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని దేవరకోట దేవస్థానం నుంచి శ్రీరాముని ప్రతిమతో శోభాయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హిందూవాహిని తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, ఇందూర్ విభాగ్ ప్రముఖ్ మందుల విక్కీ, జిల్లా సహ ప్రముఖ కందుల హరీష్, హిందూవాహిని నాయకులు శంకర్, మనోజ్, అజయ్, హిందూవాహిని నాయకులు పెద్దసంఖ్యలో దాదాపు 10 వేల మంది హాజరయ్యారు.

2 లో..

శ్రీరాముని శోభాయాత్రను పట్టణంలోని దేవరకోట దేవస్థానం నుంచి బయలుదేరి బాలాజీవాడ, ద్యాగవాడ, చింతకుంట వాడ, పాత బస్టాండ్, కొత్తబస్టాండ్, బుధవార్‌పేట్, డాక్టర్‌లైన్స్, గాంధీచౌక్, సోమవార్‌పేట్ వరకు కొనసాగి తిరిగి దేవరకోట దేవస్థానంకు శోభయాత్ర చేరుకుంది. దారిపొడవున హిదూవాహిని నాయకులు, యువకులు జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో వీధులన్నీ శ్రీరాముని నామస్మరణతో మారుమ్రోగాయి. అలాగే దారిపొడవున యువకులు కాషాయ జెండాలు పట్టుకుని డిజె పాటలకు నృత్యాలు చేశారు. దారిపొడవున పలువురు సంఘ నాయకులు శోభయాత్రలో వెళ్లిన వారికి మంచినీటిప్యాకెట్లను, మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హిందూవాహిని నాయకులు మాట్లాడుతూ శ్రీరాముని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## ఇరుక్కు పోయాడా..? ఇరికిస్తున్నారా..?




- రోజుకో మలుపు తిరుగుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వివాదం
- ముప్పేట దాడికి సిద్ధమైన విపక్షాలు, అస్త్రాలందిస్తున్న అధికార పక్షనేతలు
- ఆరోపణలోన నిజం లేదు, రైతులను మోసం చేస్తే కేసులు పెట్టామంటున్న ఎమ్మెల్యే వర్గీయులు
- ఇవిగో సాక్షాలంటూ రోజుకో వీడియో విడుదల చేస్తున్న అరిజన్ పాల సంస్థల సభ్యులు. బదనమవుతున్న ఎమ్మెల్యే

2 లో..

“కేంద్రంలో చక్రం తిప్పాలి. రాష్టంలో మళ్లీ అధికారంలోకి రావాలి. బిఆర్ఎస్ పార్టీకి ముందున్న సవాళ్లు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంలో గులాబీ బాస్‌కు రుచించడం లేదట. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి విషయంలో గుర్రుగా ఉన్నారనే సమాచారం.

## బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుంది

- అభివృద్ధికి అమడ దూరంలో బెల్లంపల్లి
- తలాపున ప్రాణహిత పారుతున్న సాగునీటికి నోచుకొని బెల్లంపల్లి ప్రజలు



వివరాలు 2 లో..

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 14వ రోజుకు చేరిన పాదయాత్రలో భాగంగా తిరుమల ఏస్టేట్స్ కన్నాల, బల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న బొగ్గు బావి, బొంబాయి, దుబాయి బ్రతుకులు మారలేదు, మన కొలువులు మనకే, మన సంపద మనకే, మన వనరులు మనకే అని ఉద్యమ సమయంలో మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిన కేసిఆర్.



# శోభాయమానంగా శ్రీరాముని శోభయాత్ర

మొదటిపేజి తరువాయి : ఆయన అడుగుజాడల్లో నడవాలని, ధర్మానికి ప్రతీక శ్రీరాముడు అని పేర్కొన్నారు. మన హిందూ సాంప్రదాయాలను ఎప్పటికి మరిచిపోవద్దని, హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టుబొట్టు అనేది మానవ జన్మకు ఎంతో ప్రాముఖ్యత వంటిదన్నారు. మన సాంప్రదాయ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఈ శోభాయాత్ర ర్యాలీలో హిందూ వాహిని నాయకులు, పలు మండలాల నుంచి వచ్చిన



యువకులు, బిజెపి నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అప్పాల గణేష్, మెడిసెమ్మ రాజు, రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, డాక్టర్ రఘునందన్‌రెడ్డి, విహెచ్‌పి నాయకులు రాజేందర్, భజరంగ్‌దళ్ నాయకులు, పలువురు వ్యాపారవేత్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇరుక్కుపోయాడా..? ఇరికిస్తున్నారా..?

మొదటిపేజి తరువాయి :

**అందుకే ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, పార్టీకి నష్ట కలిగించే వారిని పక్కకు పెట్టాలనే ఆలోచనలో గులాబి బాస్ ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యవహారంపై నియోజకవర్గంలో అనేక వదంతులు చక్కర్లు కొడుతున్నాయి."**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య వివాదాల ఎమ్మెల్యేగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండడని, స్వపక్ష నేతలతోనే ఆయనకు సరైన సఖ్యత ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు. పలు అవినీతి వ్యవహారాల్లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతను తాజాగా అరిజన్ పాల సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం బెడిసికొట్టి లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా చర్చల్లోకి ఎక్కారు. అయితే సంబంధం లేదని తప్పించుకుంటున్న ఎమ్మెల్యేకు అరిజన్ పాల సంస్థ వ్యవహారంలో పక్కాగా ఇరుక్కుపోయాడని చర్చ జరుగుతుంది. తనకు సంబంధం లేదని, ఆరోపణలన్ని అవాస్తవాలని ఎమ్మెల్యే చెబుతుంటే రోజుకొక వీడియో, ఆడియో విడుదల చేస్తున్న అరిజన్ పాల సంస్థ సభ్యులు ఇదిగో సాక్ష్యాలు అంటూ మీడియా ముందుకు వస్తున్నారు.

**..ఎమ్మెల్యే పై పెరుగుతున్న వ్యతిరేకత**



ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యవహార శైలి ఇంతవరకు వివాదస్పదం కాగా ప్రస్తుతం విపక్షాలకు వస్త్రాలుగా మారాయి. తనకు ఎదురులేదని నియోజవర్గంలో తనను ఎదిరించే వారే లేరని ఆయన అనుచరులు గొప్పగా చెప్పుకునేవారు, ప్రస్తుతం ఆ సీను రివర్స్ అయిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో విఫలమయ్యాడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా పూర్తి చేయలేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. అభివృద్ధి మూసుకులో అవినీతికి పాల్ప డ్డాడని, ప్రశ్నిస్తే అయన అనుచ రులతో దాడికి తెగబడ్డాడని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. మందమర్రి టోల్గేట్ వద్ద సిబ్బందిపై దాడి, సింగరేణి భూములు, ప్రైవేట్ భూముల కబ్జా ఆరోపణలు, అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై హైకోర్టు నోటీసుల వ్యవహారం, తదితర అంశాలన్ని నియోజకవర్గంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

**...అరిజన్ డైరీ వారు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనివి, నాకు ఏ సంబంధం లేదు**

**-ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

దీనిపై వివరణ కోరగా ఆయన ఈ క్రింది విధంగా స్పందించాడు. ఆరిజిన్ డైరీ ఆదినారాయణ చేస్తున్నటువంటి ఆరోపణలు నిరాధారమైనవని, నేర చరిత్ర ఉన్న తను అనేక మోసాలకు పాల్పడ్డాడని చాలా చోట్ల అతనిపై కేసులు ఉన్నాయన్నారు. నేను కూడా కేసు పెట్టించడంతో కక్షపూరిత ధోరణితో నాపై ఆరోపణలు చేస్తున్నారని, అమాయకురాలైన అమ్మాయితో నాపై లైంగిక ఆరోపణలు చేయిస్తున్నాడన్నారు. నాకే పాపం తెలియదని నా నియోజకవర్గంలో మేలు జరుగుతుందనే ఉద్దేశంతో, వారికి అవకాశం ఇచ్చిన మాట నిజమేనని రైతులను మోసం చేసి కోట్ల రూపాయలు దండుకున్నాడని, దీని వెనుక ప్రతిపక్షాల కుట్ర కూడా దాగి ఉందని, ఎన్నికల సమయం కావడంతో నన్ను అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆయన వివరించారు.

**అప్రమత్తంగా లేకుంటే ఇక అంతే**

బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు ఇది చాలా కీలకమైన సమయం, ప్రతిపక్షాలు ఎలాగూ ఆరోపణ చేస్తూనే ఉంటాయి. కాని వారికి వస్త్రాలు అందిచండం మన అసమర్ధతనే అవుతుంది. ఎమ్మెల్యే నోటి దూసుకు అధికారులు భయపడి అభివృద్ధి జరగలేదని ఆరోపణలు స్థానికంగా చర్చ జరగడం ఎమ్మెల్యేకు మైనస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీల నాయకులు నియోజకవర్గాన్ని సందర్శించిన సందర్భాల్లో ఎమ్మెల్యే వ్యవహార సరళిని ఎండ కట్టారు. ఇది రాజకీయ నాయకులకు మామూలే కామనీ ప్రజల కూడా అదే ఆలోచనలో ఉంటేనే ప్రమాదం. తన తప్పు లేదంటున్న ఎమ్మెల్యే తనను గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా నిలవాల్సి ఉంది. ప్రజల మనస్సు ను దోచుకోవాల్సి న అవసరం ఉంది. నాయకుడికి ప్రజలే బలము, బలగం. అదేవిధంగా స్థానిక అధికార పార్టీ నాయకులే రెండుగా చీలిపోయిన రోడెక్కిన నేపథ్యంలో ఆచితూచి అడుగులు వేయాల్సి ఉంది. ఇటు ప్రజల మన్ననలు పొందుతూ, అధికార పార్టీలో ఐక్యతను చాటుకుంటూ, గులాబీ బాస్ మనసు గెలుచుకోకపోతే దుర్గం చిన్నయ్యకు వచ్చే ఎన్నికల్లో గడ్డు పరిస్థితే అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## కన్నుల పండువగా
# భద్రాద్రి రామయ్య కళ్యాణం
### - పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మొదటిపేజి తరువాయి :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో జగదాబి రాముడి లోకపావని సీతాదేవి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. రాములోరి కళ్యాణ విశిష్టతతో పాటు భద్రాద్రి ఆలయ చరిత్ర, వైభవాన్ని భక్తులకు వివరిస్తున్నారు. వేద పండితులు, భద్రాచలం ఆలయం ఆరుబయట మిథిలా స్టేడియంలో కళ్యాణ వేడుక జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియంతోపాటు భద్రాద్రి పురవీధులు మారుమ్రోగాయి.

## నిరుపేద కుటుంబాన్ని
# ప్రభుత్వమే ఆదుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన పుర్రె గంగన్న ఉండే ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లంతా కాలిపోయింది. వారి కుటుంబ సభ్యులను మండల మాల సంక్షేమ సంఘం నాయకులు పరామర్శించారు. రూ.1లక్షల వరకు నష్టపోయారన్నారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకొని చేయూతనందించాలని మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుడుగు పోచ్చన్న తెలిపారు.ఆయనతో పాటు సత్యనారాయణ, శ్రీనివాస్, గంగన్న తదితరులు ఉన్నారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులతో భూమిపూజ

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :

మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి అనుసంధానమైన పొట్టపెల్లి బి గ్రామంలో గురువారం రోజున 10 లక్షల రూపాయల నిధులతో డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రఎడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ నూకల రాజేంధర్ యాదవ్, ఎంపిటిసి కళ్యాణి గోవర్ధన్, ప్రతాప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఓటమి
# బయం పట్టుకుంది
### -సింగరేణిలో కొత్త కొలువుల రిక్రూట్‌మెంట్ లేవు
### -సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మొదటిపేజి తరువాయి :

స్థానిక ఉద్యోగులు 99శాతం ఉన్న సింగరేణిలో 1.05లక్షల నుంచి 42వేల ఉద్యోగాలకు కుదించిన కేసిఆర్. సింగరేణిలో పని చేస్తున్న 60 వేల మంది ఉద్యోగాలు తీసివేసి రోడ్డుపాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిజాం కాలం నుంచి ఇప్పటి వరకు తెలంగాణకు నష్టం చేసిన దాంట్లో మొదటి వ్యక్తి సిఎం కేసిఆర్. సింగరేణిలో రిటైర్మెంట్ తప్ప కొత్త కొలువుల రిక్రూట్ మెంట్ లేదు. సింగరేణి సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం చేస్తుంటూ చూస్తూ ఊరుకుందామా? మన సంపదన మనం కాపాడుకుందామా? ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలు జరపని కేసిఆర్. ఎన్నికలు వచ్చినప్పుడే దళిత బంధు, దళిత ముఖ్యమంత్రి, గొర్లు, బర్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, భద్రాది కళ్యాణానికి కోటి, నిరుద్యోగభృతి, ఇండ్లు కట్టుకునే వారికి 3లక్షల సాయం, పోడు భూముల పట్టాల పంపిణీ కేసిఆర్‌కు యాదికి వస్తున్నాయి. తొమ్మిదేళ్లుగా ఇదే హామీలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ 2014 వరకు ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు సాయం చేసింది. డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానని వైఫల్యం చేందిన బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా 3లక్షల పథకాన్ని తెచ్చింది. 2014వ సంవత్సరం నుంచి నేటి వరకు ఇళ్ల నిర్మాణం ఖర్చులు 3రెట్లు పెరిగిన ప్రభుత్వం ఇచ్చే సాయం ఏమిలేదు. ఎన్నికల ముందు కూర్చి వేసుకొని పోడు భూములు పంపిణి చేస్తానని పదేపదే చెప్పే ముఖ్యమంత్రికి 9 ఏళ్లు అవుతున్న కూర్చి దొరకడంలేదా? కూర్చి వేసుకునే స్థలం దొరకడం లేదా? అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుంది. ఓటమి భయంతోనే ప్రజలను మాయ చేసేందుకు కేసిఆర్ హామిల వర్షం కురిపిస్తున్నారు. రాహుల్ వెంటనే దేశ ప్రజలు, దేశ ద్రోహులు ఆర్ధిక నేరస్తులు, మోడి వెంట బ్యాంకులో నుంచి తీసుకున్న కోట్ల సంపద ఎగ్గోడుతున్న ఆర్ధిక నేరస్తులతో అంటకాగుతున్న మోడికి ప్రజలు బుద్ధి చెబుతారు. తలాపున ప్రాణహిత పారుతున్న సాగునీటికి నోచుకోని బెల్లంపల్లి ప్రజలు. 2008-2009 సంవత్సరంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బెల్లంపల్లికి మంచినీళ్లు అందించే కార్యక్రమాన్ని కంగ్రెస్ ప్రభుత్వం చెపట్టింది. బ్యారేజ్ వచ్చిన తరువాత మిషన్ భగీరథ పథకం ద్వారా బెల్లంపల్లికి కొమురం భీం ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించే కార్యక్రమం చేపట్టారు. మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయి, బిల్లులు డ్రా చేసినప్పటి మంచినీళ్లను అందిచలేని దౌర్భాగ్యా స్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది కొమురం భీం ప్రాజెక్టు ద్వారా తీసుకువచ్చే నీటిలో ఓబి కాలుష్యం కలిసి తాగడానికి పనికి రాకుండా పోతున్నాయి. పైపులు అమ్ముకోవడంకోసమై మిషన్ భగీరథ స్కీం తెచ్చారు. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రజెక్టు నుంచి నీళ్లు ఇవ్వాలిసిన ప్రభుత్వం భగీరథ పైపులు అమ్ముకోవడం కోసమై కొమురభీం ప్రాజెక్టుకు మార్చరు. నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే సింగరేణి స్థలాలు కబ్జా చేయడానికి వస్తారనే ప్రచారం ఉంది. ప్రజల కోసం ఖర్చు పెట్టలిసిన డబ్బులను తన బినామీ రియల్ వెంచర్‌లలో రోడ్డు వేయడానికి ఎమ్మెల్యే ఖర్చు పెడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది సౌకర్యాలు తొమ్మిది ఏళ్లుగా తీసుకురాలేకపోయారు. స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కాదు చేత కాని చెన్నయ్య అని ప్రజలు పిలుస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ అసమర్థ పాలన, చేతన కాని చెన్నయ్య లాంటి ఎమ్మెల్యే నిర్వహకం అభివృద్ధికి అమడ దూరంలో బెలనంపిలన ఉందని అన్నారు. నియంతృత్వన్ని ఎదిరించే పోరాడే గడ్డ చారిత్రాత్మకమైన పోరాటలకు పురిటి గడ్డ బెల్లంపల్లి అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, పిసిసి ఉపాధ్యక్షులు మదన్ మోహన్ రావు, గండ్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సారంగాపూర్, ప్రభాతవార్త :



సీతారాముల కళ్యాణోత్సవం గురువారం రోజు కన్నుల పండువగా జరిగాయి. శ్రీరామనవమిని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోనఇ స్వర్ణ, జాం దేవాలయాలను అందంగా ముస్తాబు చేసి స్వామి వారి కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వర్ణ గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవానికి అడెల్లి పోచమ్మ ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రఎడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డిలు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరాగా ఆయా ఆలయాలు భక్తులతో కిక్కిసిరిపోయాయి. మేళతాళాలు, వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణ మధ్య సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించగా మహిళలు సీతమ్మ తల్లికి ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో భక్తులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పాకాల రాంచందర్, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, పార్టీ కన్వీనర్ మాధవరావు, ఎంపిటిసి భోజారెడ్డి, మల్లేష్, మాజీ అడెల్లి టెంపుల్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆది, కరిపె విలాస్, తిరుమల చారి, దాసరి ప్రశాంత్, కమిటి సభ్యులు అన్ని గ్రామాల విడిసి సభ్యులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాలలో సీతారాముల కళ్యాణంను ఆయా గ్రామాల వీడీసీ, ఆలయ కమిటి సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం మండలంలోని పీచర, వడ్యాల్, కనకాపూర్, చామన్‌పెల్లి, గ్రామాలలో రామాలయంలోని సీతారాముల వారి కళ్యాణం కమనీయంగా జరిగింది. పీచర, వడ్యాల్, చామన్‌పెల్లి గ్రామాలలో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణంకు ముందు సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలను కళ్యాణం తర్వాత ఆయా గ్రామాలలో వీధులగుండా ఊరేగించారు. ప్రతీ ఇంటి నఉంచి తలంబ్రాలు పట్టు వస్త్రాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఒకేసారి గ్రామస్థులందరూ పాల్గొడంతో గ్రామంలోని వీధులన్నీ జనసంద్రంలో మారాయి. సీతారాముల నామస్మరణతో మారుమోగాయి. డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, పీచర గ్రామంలో సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, చామన్‌పెల్లి గ్రామంలో సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బుర్రి లత భూమేష్, గంగాధర్, అట్ల లలిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల వారి కళ్యాణం

భైంసారూరల్, ప్రభాతవార్త :



భైంసా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు శ్రీసాయిబాబా మందిరంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామునికి పూజలు చేసి ఆలయ పూజారి జై.చంద్రశేఖర్ దంపతులు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని అన్నారు. శ్రీసాయిబాబా ఆలయంలో కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, జాతర కళాబృంధం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వంజర్ మహాలక్ష్మి ఆలయానికి సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం వంజర్ గ్రామ మహాలక్ష్మి దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవాలయాలు, సీసీ రోడ్లు, మురికి కాల్వలు, అలాగే అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. ఎంపిపి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ తరపునే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనె లక్ష్మయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ ఆశ్రిత రెడ్డి, అడెల్లి దేవస్థాన చైర్మెన్ ఐటి చందు, మాధవరావు, పాకాల రాంచందర్, రాజు, మహేష్ యాదవ్, నవీన్‌గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో ఘనంగా వీద్యాపీఠ ఆవిర్బావ దినోత్సవం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శ్రీరామనవమి, విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు. ప్రధానవక్తగా ఊరేకర్ రాజేంధర్ హాజరై శ్రీరామ నవమి విశిష్టతను, శ్రీరాముని జీవిత వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. శ్రీరాముడు ఆదర్శ పురుషుడని, ధర్మానికి ప్రతీక అని కొనియాడారు. అనంతరం ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజున శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భవించిందని, దీనికి కారకులు శఠగోపం లక్ష్మినరసింహా చార్యులు అని, వారి కృషిని కొనియాడారు. ఈ విద్యాపీఠం స్తాపించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపబడుతున్నాయని తెలిపారు. విద్యార్థులు వేషాధారణలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్, అకాడమిక్ ఇంచార్జి స్వప్న, శర్మ, పోషకులు కారేకర్ గంగాధర్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## కుభీర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీరాముని చిత్రపటానికి పూజలు చేసి మున్నూరుకాపుల కులదైవం శ్రీరాముడని ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కుల పెద్దలు, కులసంఘం నాయకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు అధ్యక్షులు సిద్ధం వివేకానంద, తాలూకా సంఘం ఉపాధ్యక్షులు పుప్పాల పీరాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్నిల అనీల్, గ్రామ సర్పంచ్ వీరా విజయ్‌కుమార్, ఎంపిటిసి నాగలింగం, బిజెపి బిసి మోర్చా మండల అధ్యక్షులు వేశాల దత్తాత్రేయ, మున్నూరుకాపు సంఘం మీడియా కన్వీనర్ దత్తాత్రి, సెక్రటరీ శుద్ద దత్తాద్రి, మున్నూరుకాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న ట్యాబ్ అప్పగింత

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న ట్యాబ్‌ను గురువారం రోజు డిఎం సాయన్న బాధితునికి అప్పగించారు. జూబ్లీబస్ స్టేషన్ నుంచి నిర్మల్‌కు వచ్చిన బస్సులో స్థానిక విశ్వనాథ్‌పేట్‌కు చెందిన పి.అఖిలేష్ ప్రయాణించారు.బస్సులో ట్యాబ్ మరిచిపోయి అలాగే వెళ్లిపోయాడు. సెక్యూరిటీ సిబ్బంది ఎన్.విగ్నేశ్వర్‌రెడ్డి ట్యాబ్‌ను గుర్తించి డిఎంకు అప్పగించగా బాధితునికి అందజేశారు. దీంతో ఎన్.విగ్నేశ్వర్‌రెడ్డిని పలువురు అభినందించారు.

## భక్తులకు మంచినీళ్ల పంపిణీ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



శ్రీరామనవమిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలో హిందూవాహిని ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీరాముని శోభాయాత్రలో భక్తులకు శ్రీధర్మశాస్త్ర యూత్ ఆధ్వర్యంలో మంచినీటిని పంపిణీ చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు దారిపొడవునా మంచినీరు అందించారు. కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేంధర్ మాట్లాడుతూ శ్రీధర్మశాస్త్ర యూత్ ఆధ్వర్యంలో మంచినీటిని పంపిణీ చేయడం హర్షనీయమని కొనియాడారు.

# ఎమ్మెల్యే చిన్నయ్య అనుచిత వ్యాఖ్యలు నిజం కాదు

మందమర్రి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యపై అనుచిత వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వాట్సప్ ద్వారా ప్రచారం చేసిన అరిజన్ డైరీ డైరెక్టర్‌లు ఆదినారాయణ, శైలజలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మందమర్రి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మంచిర్యాల నేతకాని మహార్ జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు తదుపరి రాంబాబు మాట్లాడుతూ బెల్లంపల్లి నాయోజకవర్గ ఎమ్మెల్యే చిన్నయ్యపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఇదంతా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీద కొంత మంది ఆయన పరువుకు భంగం కల్పించాలని ఉద్దేశంతో కుట్రతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని నేతకాని మహార్ సంఘం జిల్లా ఇంచార్జి సునార్కర్ రాంబాబు తెలిపారు. అరిజన్ డైరి డైరెక్టర్లు ఆదినారయణ, శైలజ అనే వ్యక్తులు రైతుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు తీసుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారిని బెల్లంపల్లికి పిలిపించి పోలీసులకు అప్పగించిడం జరిగింది. రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఆరిజన్ డైరీ ప్రతినిధులు సంప్రదిస్తే ఎమ్మెల్యే అంగీకారం తెలిపారు. రైతుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి సంస్థ ఎత్తేశారని ఇలా రెండు తెలుగు రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలలో చేసిన మోసాన్ని ఎమ్మెల్యే ఎండగట్టడంతో ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలు దిగారు. అందులో భాగంగా ఎమ్మెల్యే ఆయన గౌరవాన్ని భంగం కల్పించే విధంగా సామాజిక మాధ్యమంలో వాట్సప్ ద్వారా ఎమ్మెల్యే చిన్నయ్య పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆయన పరువుకు నష్టం చేకుర్చారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మందమర్రి అదనపు ఎస్సై మహేందర్‌కు తెలపడం జరిగింది. బెల్లంపల్లి నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ ఒన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే పై కొంతమంది కుట్రపన్ని ఆరిజన్ డైరీ వ్యక్తులతో కలిసి ఎమ్మెల్యే కావాలనే బదనం చేస్తూ ఫేక్ చాట్ క్రియేట్ చేసి ఎమ్మెల్యే చిన్నయ్య మీద అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఆరిజన్ డైరీ డైరెక్టర్‌ల వారి ఎస్సి., ఎసిటి అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునార్కర్ మల్లేస్, సెగ్గం సుధాకర్, గోలేటి లక్ష్మి, శివాని తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే అభ్యర్థులు

జన్నారం, ప్రభాతవార్త

రాములోరి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని గురువారం రోజున జన్నారం మండల కేంద్రంలోని రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి పోటీలో ఉండే అభ్యర్థులు హాజరయ్యారు. ఎప్పుడు లేని విధంగా ఈసారి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి భారీగా పోటాపోటి ఉండంతో ఇప్పటికి అభ్యర్థులు తమ తమ ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు. పండుగలు వచ్చిన పోటీ చేసి అభ్యర్థుల ఫ్లెక్సిలు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రస్తుత ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ మాత్రమే కాకుండా పోటీలో ఉండే మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, హరి నాయక్, బాదావత్ పూర్ణచందర్ నాయక్, శర్మన్ నాయక్, వెడమబొజ్జు పటేల్ల వరుసగా వచ్చి వెళ్లడంతో ఒక్కసారిగా రామాలయంలో రాజకీయం చోటుచేసుకుంది.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

దండేపల్లి, ప్రభాతవార్త



యుగ పురుషుడు ఆదర్శనీయుడైనటువంటి సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగ జరిగింది. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం చింతపల్లి గ్రామంలో ఈ వేడుకను దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందలాది స్వాముల, భక్తజనసంద్రంలో మధ్యలో వేదపండితుల మంత్రోచ్చారణలతో ఈ కళ్యాణ వైభోగాన్ని జరిపించారు. ఈ వేడుకను ప్రజలంతా వీక్షించి రామచంద్రప్రభువును భక్తిప్రపత్తులతో ఆరాధించడం జరిగింది. తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

**-ఆలయ కమిటీల ద్వారా మహాన్నదానం**

**-బందోబస్తు నిర్వహించిన పట్టన ఎస్సై బి. అశోక్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ కొదాండరామాలయం, శ్రీశ్రీశ్రీ విజయగణపతి, క్యాతన్‌పల్లి క్రాస్ రోడ్డు హనుమాన్ మందిర్, బొగ్గుల గుట్ట గ్రామపంచాయతీ, శేష్‌పల్లిలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను వేళతాళలతో ఊరెగింపుకు ఆలయాలకు తీసుకువచ్చారు. అనంతరం వేద బ్రహ్మణుల మంత్రోత్సవముల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకంచి స్వామి వారి ఆశిస్సులు పొందారు. భక్తులు అధిక సంఖ్యలో తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవాసమితి ఆద్వర్యంలో బెల్లం పానకం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, శ్రీరామ్ చిట్ ఫండ్స్ దద్దొజనం, కల్కి భగవాన్ సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేశారు. ఆలయాలలో పట్టణ ఎస్సై బి. ఆశోక్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, అనధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ శ్రీసీతా రాముల కళ్యాణం

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలోని స్థానిక రామాలయ దేవస్థానంలో గురువారం రోజున శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు మిక్కిలినేని రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయలను విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేసి పూలమాలలతో అలంకరించారు. ఉదయం నుండే శ్రీ సీతారాముల దర్శనానికి భక్తులు బారులు తీరారు. దేవాలయంలో ఉదయం నుండే వేద పండితులు గుండి నరాహరి శర్మ, గుండి సత్యనారాయణ శర్మ, గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలోని ఉత్సవ విగ్రహాలకు శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించగా భక్తులు కనులారా వీక్షించి స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం వేళ శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఘనంగా ఊరెగింపు చేశారు.



ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మంచి నీటి సౌకర్యం, అల్పాహారం, అన్నదానం చేశారు. స్వామి వార్ల కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే రేఖశ్యాం నాయక్, నియోజవర్గంలోని రాజకీయ సీనియర్ నాయకులు రాథోడ్ రమేష్, అజ్మారా హరినాయక్, వెడ్మ బొజ్జు పటేల్, లావుడ్య శర్మన్ నాయక్, యువ నాయకులు బదావత్ పూర్ణచందర్ నాయకులు దర్శించుకున్నారు. మునుపెన్నడు లేనంతగా శ్రీ సీతారాముల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వార్లను దర్శించుకుని, తీర్థ, ప్రసాదాలు తీసుకున్నారు. దీంతో గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంఆర్ నర్సింగరావు, గుండ సుధాకర్, నాగేశ్వర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## శ్రీరామ చంద్రుడి సన్నిధిలో అంజనీపుత్ర సేవలు

**-ఆధ్యాత్మిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటాం**

**-అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్**

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు, సమాజ సేవలో అంజనీపుత్ర సంస్థ ఎల్లప్పుడు ముందుటుందని సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, అంజనీపుత్ర సంస్థ ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. గురువారం శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్, క్రిష్ణాకాలని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల మేదరివాడ, మందమర్రి మండలంలోని మామిడి గట్టు, వెంకటాపూర్, హనుమాన్, శ్రీరామ ఆలయాల్లో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్, సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక సేవకార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేక గుర్తింపును అంజనీ పుత్ర సంస్థ సొంతం చేసుకుంటుందని, ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో సైతం సంస్థ టీమ్ సభ్యుల సహకారంతో సామాజిక కార్యక్రమాలు, దైవ చింతనలో ఆధ్యాత్మిక సేవాకార్యక్రమాలు చేపడుతూ, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆపదలో ఉన్నవారికి వెన్నుదన్నుగా నిలిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ ఆలోచనలను ఆచరిస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు శక్తి వంచన లేకుండా, నిస్వార్థంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్స్, సేవా సంస్థ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత రామమయం, కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామలలో గురువారం సీతారామకళ్యాణన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయాలను సుందరంగా వేదపండితులతో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ పరిసరాలు సీతారామ కళ్యాణ వేడుకలను మంత్రాలు చదువుతూ పెళ్లి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాముల వారిని పెళ్లి కొడుకును చేయడానికి చాలా మంది భక్తులు పోటీ పడగా అదే విధంగా పెళ్లి కూతురును చేయగా చాలా మంది పోటీ పడి అవకాశాన్ని చేజిక్కించుకుని ఎంతో భక్తి శ్రద్దలతో పెళ్లి కొడుకు, పెళ్లి కుమార్తెలను తయారు చేసి కళ్యాణ వేదిక వద్దకు భాజ భజంత్రీల మధ్య పాటలు పాడుతూ నృత్యాలు చేస్తు తీసుకువచ్చారు. అనంతరం వేదపండితులు భద్రాచలంలో ఏవిధంగా వేడుకలు నిర్వహిస్తారో ఈ ప్రాంతంలో కూడా అదే విధంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో కూడా పలు వేడుకలను దంపతులు కళ్యాణానికి హాజరై పట్టు వస్త్రాలు అలాగే మండలంలోని సీతారామచంద్ర ఆలయంతో పాటు గంపల పల్లిలోని హనుమాన్ దేవాలయం వద్ద పట్టణంలోని కన్యాకపరమేశ్వర ఆలయంలో పెళ్లి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చి కళ్యాణన్ని తిలకించి శ్రీ వారి స్వీకరించి పునితులయ్యారు. అనంతరం ఆలయాల కమిటీలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో గుండా భాజా భజంత్రీలతో పాటు డిజేల మధ్య నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆవాంఛానీయ సంఘటనలు జరగకుండా ఎస్సై లక్ష్మణ భారి భద్రత ఏర్పాటు చేశారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త:**

చింతలమానేపల్లి మండల కేంద్రంలోని వీర హనుమాన్ మందిరంతో పాటు కర్జెల్లి గ్రామంలోని శ్రీ ఓంకార ఆశ్రమం, గీతామందిర్‌లో గురువారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కమిటి సభ్యులు నిర్వహించారు. అనంతరం వివిధ



గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ నందగిరి స్వామి, అబేదా నందగిరి స్వామి, సదాశివ నందగిరి స్వామి, భక్త బృందం, గ్రామస్థులు, వివిధ గ్రామాల ప్రజలు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**బెజ్జూర్, ప్రభాతవార్త:**



బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పాపన్నపేట, మర్తిడి,ఎల్కపల్లి, సిద్దాపూర్, అంబగట్ట,కాటేపల్లి, తదితర గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీతారాముల వగ్రహాలతో గ్రామస్థులు, హనుమాన్ మాలదారులు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం దాతల సహకారంతో ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ కం కౌన్సిలింగ్ తరగతులకు విద్యార్థులు హాజరు కావాలి

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి స్టడి సెంటర్ కాగజ్‌నగర్‌లో 2023-24 సంవత్సరం చదువుతున్న 2,4 సెమిస్టర్ విద్యార్థులు, సెమిస్టర్ -6 విద్యార్థులకు ఏప్రిల్ 2,8,9,16,23వ తేదీలలో కాంటాక్ట్ కం కౌన్సిలింగ్ తరగతులను నిర్వహించడం జరుగుతుందని కళాశాల కోర్డినేటర్ తూడురు దత్తాత్రేయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులకు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని ఆయన సూచించారు. ఇతర వివరాల కోసం సెల్ నెం. 9866398678ను సంప్రదించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**దహెగాం,ప్రభాతవార్త:**



దహెగాం మండల కేంద్రంతో పాటు బీబ్రా, బోర్లకుంట , తదితర గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి చుట్టు పక్కల గ్రామాలప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పండితుల వేద పండితుల వేద మంత్రాల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండుగగా జరిగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి తరలి వచ్చిన భక్త జనానికిలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజాక్షేత్రంలో పర్యటన

**పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త:**

పెంచికల్‌పేట్ మండలంలోని దర్గపెల్లి గ్రామంలో ప్రజాక్షేత్రంలో భాగంగా సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గతంలో కాంగ్రెస్ చేసిన విధి విధానాలు రానున్న రోజుల్లో ప్రభుత్వం వచ్చే పథకాలపై క్లుప్తంగా ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయార బండు, మండల సీనియర్ నాయకులు మల్లేష్, బడ్డన్న, బ్రామన్న,యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర, సాయి, సుధాకర్, కొట్టే సతీష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**సిర్పూర్(టి),ప్రభాతవార్త:**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని రైల్వే కాలనీలోని శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరుపుకున్నారు. వెంకటేశ్వర కళ్యాణ మండపంలో లోనవెల్లి, భూపాలపట్నం, చీలపెల్లితో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ దంపతులు కళ్యాణంలో పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ కమిటి వారు వచ్చి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ముమ్మరంగా పన్నుల వసూళ్లు

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ అంజయ్య ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో 2022-23 సంవత్సరానికి గాను ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు ముమ్మరంగా వసూలు చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు మార్చి 31 చివరి తేది కావడంతో గురువారం ఉదయం నుండే ఆయా వార్డులో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తిరుగుతూ ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు, లైసెన్స్ ఫీసులు, షోరూం కిరాయిలు, ఆర్థిక సంవత్సరంలో బకాయి ఉన్న ఆస్తి పన్నులను వసూళ్ల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ బాపు, మున్సిపల్ ఆర్ఐ సుధాకర్, మేనేజర్ క్రాంతి, సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, బిల్ కలెక్టర్లు నవీన్, సురేందర్, నిఖిల్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## డీఆర్‌యూసీసీ మెంబర్‌గా నియమితులైన ధోని శ్రీశైలంకు సన్మానం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:**



కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ (డీఆర్‌యూసీసీ)గా నియమితులైన బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం మెంబర్‌గా ఎంపిక చేసినటువంటి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపురావుకి బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొతపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డీఆర్‌యూసీసీ మెంబర్ ధోని శ్రీశైలంని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు ముత్తు అశోక్‌కుమార్, తాలూకా కన్వీనర్ వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, ఆరెపల్లి రాణి, మల్లేష్, చిన్నయ్య, రవి, రంజతాన్ సింగ్, రాణా ప్రతాప్‌సింగ్, దుర్గం విశాల్, తదితరులు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## చింతగూడ కోయవాగులో శ్రీసీతారాముల శోభాయాత్ర

**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త:**



శ్రీరామనవమి సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో గురువారం రాత్రి సీతారాముల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామమంతా సీతారాముల నామస్మరణతో మారు మ్రోగింది. భోయాత్రలో మహిళలు మంగళహారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో గ్రామంలోని భక్తులు, మహిళలు, హనుమాన్ మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:**



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ,కోయవాగు గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సీతారాముల వారి విగ్రహామూర్తులను ఊరేగింపుగా భాజాభజంత్రీలతో ఆయా ఆలయాలకు తీసుకొచ్చారు. వేద పండితులు పండితులు సీతారాముల కళ్యాణాన్ని వేద మంత్రోశ్చరణ మధ్య జరిపించగా భక్తులు భారీగా తరలి వచ్చి తిలకించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, హనుమాన్ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**కెరమెరి,ప్రభాతవార్త:**



కెరమెరి మండల కేంద్రంలోని శివాలయంలో గురువారం సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వ్యాపారవేత్త రామకృష్ణ దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజలు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రమాయి అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**-రమాయి మహిళ మండలి జిల్లా అధ్యక్షురాలు తులజాపూరే శోభాబాయి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తాడిత, పీడిత ప్రజలను బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి రమాయి బాయి అంబేద్కర్ చేసిన త్యాగం మరువలేనిదని రమాబాయి మహిళ మండలి అధ్యక్షురాలు తులజాపూరే శోభాబాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మిలిందనగర్ కాలనీలో గల త్రిరత్న బుద్ధ విహార్ సందర్శించి, గౌతమ్ బుద్ధుడు,అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం



మహామాయ ఉపాసిక సంఘం మహిళలు రమాబాయి మహిళ మండలి సభ్యులకు శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా రమాబాయి మహిళ మండలి అధ్యక్షురాలు టి.శోభాబాయి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతి అడుగులో అడుగు వేస్తూ తాడిత, పీడిత హక్కులకై పోరాడిన ధీరవనితని అన్నారు. తన నలుగురు బిడ్డలను సమాజం హితం కోసం కోసం త్యాగం చేసిందని అన్నారు. ఆ మహనీయురాలి అడుగు జాడల్లో ప్రతి మహిళ నడవాలన్నారు. రమాబాయి అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి మహిళ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహామాయ ఉపాసిక సంఘం అధ్యక్షురాలు మాయబాయి, ఎంపీటీసీ ఆశబాయి, రమాబాయి మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యా మహోత్సవంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్

ఉట్నూర్, ప్రభాతవార్త:



పట్టణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలు ఆయుఆరోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో బాగుండాలని ఆయన కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని గురువారం ఉట్నూర్ పట్టణంలో శ్రీసాయి బాబా ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని మంగళ వాయిద్యాలు వేద మంత్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున అంజన్న స్వామి భక్తుల ప్రజలు తదితరులు ఈ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున భోజన సౌకర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రాములవారి కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా చూసే వారికి మహాభాగ్యం కలిగించేలా పెండ్లి జరిగింది. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణానికి ధీరజ్ పంతుల చారి కళ్యాణ మహోత్సవాన్ని చూసే వారికి ఆహ్లాదకరంగా సీతారాములు ఉన్నారు అనే విధంగా పెండ్లి జరిపించారు. సీతారాముల వెంట ఆంజనేస్వామి, లక్ష్మణుడు వారి కళ్యాణాన్ని తిలకించిన విధంగా ప్రజలకు ఆనందం కలిగించేలా అంగరంగ వైభవంగా ఆశేష జన వాహిని నడుమ శ్రీరాములల వారి పెండ్లి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, ఎక్స్ ఎంపీటీసీ లక్ష్మన్నయాదవ్, పెద్ద లక్ష్మన్న నూకల, ఎండోమెంట్ మాజీ చైర్మన్ ప్రియా వెంకట్‌రెడ్డి, అదేవిధంగ బీజేపీ నాయకులు పూంద్రు అశోక్‌రెడ్డి, పలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు అనేక సంఖ్యలో పాల్గొని ఆక్షంతలు వేసి తలంబ్రాలు పోసి సీతామాదేవికి మంగళ సూత్రాన్ని శ్రీరాముల వారు కట్టిన విధంగా కనులకు అగిపించింది. గ్రామ ప్రజలు రామనామ స్మరణతో మారుమోగించారు.

## జిల్లా ప్రజలు పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్**

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖశాంతులతో ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా జైనథ్ మండలంలోని ఆనంద్‌పూర్, భోరజ్, పిప్పర్‌వాడ గ్రామాల్లో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ దేవుని వేడుకున్నారు. కరోనా వంటి భయాంకర వ్యాధు నుంచి ప్రజలకు సంరక్షించుకోవాలని వేడుకున్నారు. అనంతరం డప్పులు, భజాల మధ్య అనంత్‌పూర్ గ్రామంలోని శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కటకం రాందాస్, జిల్లా మండల నాయకులు రత్నాకర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, గౌకర్ విశాల్, ముకుంద్‌లతో పాటు అనంద్‌పూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని కరంజి, ఆనంద్‌పూర్, పిప్పర్‌వాడ, భోరజ్ గ్రామాలలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, పిప్పర్‌వాడ సర్పంచ్ సంతోష్‌రెడ్డి, యువజన నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, గిమ్మ, ఎంపీటీసీ భోజన్న, గూడ ఎంపీటీసీ రమేశ్ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా మాజీ మంత్రి సి.రాంచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు

జైనథ్, ప్రభాతవార్త:



ప్రజల కోసం పుట్టిన నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కాంగ్రెస్‌నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాత్నాల చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, జైనథ్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిడుగు స్వావి యాదవ్, సీనియర్ నాయకులు రెంజర్ల రాజన్న, జైనథ్ గ్రామ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షాబీర్, ధార్క లింగన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## అంబేద్కర్‌నగర్‌లో బోరు వేయించిన ఎంపీ

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని అంబేద్కర్‌నగర్‌లో కాలనీవాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ సోయం బాపురావు బోరు వేయించారు. గురువారం స్థానిక బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో బోరు వేయించి దానికి మోటార్ బిగించి నీటి కొరత తీర్చారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తున్నానని మాట ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులకు తదితరులు ఉన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ. 55,555 విరాళం

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని కప్పర్ల గ్రామంలో నూతనంగా చేపడుతున్న రామాలయం నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన ఉపలంచి నగేష్ తన వంతుగా గురువారం రూ.55,555 నగదు విరాళం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సదానందం, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ జడ్పీటీసీ నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాపేందర్, వీడీసీ చైర్మన్ అశోక్, మహేందర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సంతోష్, తిరుపతి, నిఖిల్, సునీల్, కార్తిక్ పాల్గొన్నారు.

## సీతారాముల వారి పెండ్లి వేడుక

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ సీతారాముల పెండ్లి వేడుకకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శబరిమాత మందిరంలో శ్రీరామనవమి వేడుకలు స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ దంపతుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. నేరడిగొండ మండల కేంద్రంలోని పల్లకిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావుల ఆదేశాల మేరకు చింతల మానేపల్లి కేజీబివి, ఆర్‌ఆర్‌ఓ కాలనీ, జడ్పిఎస్‌ఎస్ పెట్రోల్‌పంప్, మైనార్టీ పాఠశాల మరియు కళాశాల బాయ్స్ 1,2లో సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని షీటీం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా సైబర్ క్రైమ్ ఎలా వలలో పడుతున్నారో వారి నుండి జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలన్న విషయంపై విద్యార్థులకు షీటీం ఏఆర్ ఎస్‌ఐ శ్రీనివాస్ వివరించారు. సైబర్ క్రైమ్‌కు గురి అయిన వెంటనే 1930కు కాల్ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే షీటీంను సంప్రదించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్ష సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు నెంబర్లు ఇవ్వకూడాదని సూచించారు. ఏదైనా అత్యవసర సమయాల్లో డయల్ 100కు కాల్ చేయాలని లేదా షీటీం 8712670565కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది సునిత, రమా, ఆయా పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం మైనార్టీ సబ్సీడి రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 50 యూనిట్లకు గాను 752 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల దారుల దృవపత్రాలను ఆయా బ్యాంకు అధికారులు, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. పట్టణంలోని ఆంధ్రా బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఎస్‌బిఐ, కేంద్ర సహకార బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంక్ తదితర బ్యాంకుల ఫీల్డ్ ఆఫీసర్లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్‌బిఐ బ్యాంకులో కేవలం 6 యూనిట్ల రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకు అధికారులు ముందుకు రాగా 450 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు దారులను మీరు ఏం చేస్తుంటారు, రుణాల ఏం చేస్తారంటూ అడిగారు. కాగజ్‌నగర్ మున్సిపల్‌లో మొదట మైనార్టీలకు 25 యూనిట్లు మాత్రమే ఉండగా మంగళవారం రాత్రి మరో 25 యూనిట్లు మంజూరు చేస్తు మైనార్టీ కార్పొరేషన్‌కు ఉత్తర్వులు అందాయి. దీంతో మొత్తం 50 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 750 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అంజయ్య, మెప్మా ప్రతినిధులు ఉషా, మోతిరాం, జిల్లా మైనార్టీ అధికారి మహమూద్ రబ్బాని, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సరస్వతి విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతి విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ శ్రీరామనవమి రోజున సరస్వతి విద్యాపీఠం ఆవిర్భవించిందని, నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుని శాఖలుగా విస్తరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు నరేష్, పాఠశాల బాధ్యులు ప్రవీణ్ కుమార్, లింగన్న పాల్గొన్నారు.

## బీజేపి విలువలతో కూడిన పార్టీ

**- బీజేపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి**

బెజ్జూర్,ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెప్పుకుంటూ సోషనల్ మీడియా వివిధ మాధ్యమాలలో పోస్టులు పెడుతున్న డోంగ్రి అరుణ్‌కుమార్‌కు ఎలాంటి పోస్టు లేదని బీజేపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపి పార్టీ విలువలతో కూడిన పార్టీ అని సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. అతను కేవలం బీజేపి పార్టీ పరువు తీస్తూ పార్టీలో ఉన్న నాయకులపై బురద చల్లుతూ దుష్ప్రచారాలు చేస్తున్నాడని ఆయన అన్నారు.

## బాలుడు అదృశ్యం, కేసు నమోదు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని బోరేగామ్ గ్రామానికి చెందిన మంచువార్ సాయి చరణ్(13) అనే బాలుడు అదృశ్యమైనట్లు గురువారం ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. సాయిచరణ్ దిలావర్‌పూర్‌లోని బీసీ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శివరాత్రి సెలవుల్లో భాగంగా ఇంటికి వచ్చి తిరిగి వెళ్లలేదు. స్కూల్‌కు వెళ్లాలని తండ్రి మంచువార్ లింగం కోప్పడగా బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇంట్లో ఆచూకీ దొరకకపోవడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రామనవమి వేడుకలను గురువారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీరాముడి చిత్రపటానికి ఎమ్మెల్యే రేఖానాయక్, అందునాయక్‌తండా, రాంసింగ్ మహారాజ్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు ఆర్యన్ మహారాజ్, గుడిహత్నూర్ జడ్పీటీసీ బ్రాహ్మానంద్, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, ఉప సర్పంచ్ టేహర్ గణేష్, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రధాన రహదారిపై డిజేతో భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. యువకులు శ్రీరాముడి పాటల మీద నృత్యాలు చేశారు

## గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



శ్రీరామనవమి ఉత్సవాన్ని పుర స్కరించుకుని నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. దారిపొడవున హనుమాన్ స్వాములు భక్తి పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, హనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా

ఖానాపూర్, ప్రభాతవార్త :



శ్రీరామ నవమి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్‌లో గల శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెంబి జడ్పిటిసి జానుభాయ్ రమేష్ దంపతులు హాజరయ్యారు. కళ్యాణ దాతగా, పూలమాలలతో స్వామి వారిని అలంకరణ చేసి కళ్యాణం జరిపించారు. ఆలయ కమిటి సభ్యుల కోరిక మేరకు భారీ విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని సీతారాముల వారి ఆలయ పునర్నిర్మాణం కోసం తనవంతుగా స్వచ్ఛందంగా 5,00,116 రూపాయల నగదు విరాళం అందించారు. రాబోయే కాలంలో తనను ఆశీర్వదిస్తే ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో దంపతులిద్దరికీ ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కడెం మండల కేంద్రంలో సీతారామ చంద్రస్వామిని దర్శించుకుని 10 వేల విరాళం అందించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## భైంసాలో ప్రశాంతంగా శ్రీరాముని శోభాయాత్ర

**- భారీగా హాజరైన రామ భక్తులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా పట్టణంలో గురువారం రోజు శ్రీరామునఇ శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శోభాయమానంగా జరిగింది. హిందూవాహిని ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహంతో పాటు ఈయేడు చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఊరేగించారు. స్థానిక గోశాలలో విగ్రహాలకు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్, బాల్కొండ పఆలక్ రామారావు పటేల్‌తో పాటు హిందూవాహిని శ్రేణులు పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించారు. పురాణా బజార్, బ్రాహ్మణ్ గల్లీ, గణేష్ నగర్, పద్మావతి కాలనీ, మున్సిపల్ రోడ్, బస్టాండ్, శివాజీ చౌక్ మీదుగా రాంలీలా మైదానం వరకు కొనసాగింది. హిందూవాహిని శ్రేణులు, రామభక్తులు పెద్ద సంఖ్యలో హాజరై డిజె సిస్టం మద్య నృత్యాలు చేశారు. జైశ్రీరాం, జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. రామనామస్మరణతో భైంసా పురవీధులు మారుమ్రోగాయి. అటు ప్రముఖులు సైతం నృత్యాలు చేస్తూ ఆకర్షణగా నిలిచారు. మహిళలు విగ్రహాలపై పూల వర్షం కురిపించారు. పలు యూత్‌లు, కుల సంఘాలు మజ్జిగ ప్యాకెట్లు, వాటర్‌ప్యాకెట్లు, ప్రసాద వితరణ చేశారు. శోభాయాత్రకు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఏఎస్పీ కాంతిలాల్ పటేల్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎస్పీ మధ్యాహ్నం వరకు అక్కడే ఉండి శోభాయాత్ర తీరును పర్యవేక్షించారు. సీసీ కెమెరాలతో శోభాయాత్రను పరిశీలించారు.

# ముధోల్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**- వైభవంగా శ్రీరాముని శోభయాత్ర**

**- మత సామరస్యాన్ని చాటిన ముస్లిం సోదరులు**

**- పోలీసుశాఖ ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు ఏర్పాటు**

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ముధోల్ ఎస్సై తిరుపతి, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, శ్రీరాముని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్ర ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై



యువకులు, గ్రామస్థులు ఆధ్వర్యంలో విగ్రహాన్ని ప్రధాన వీధులగుండా శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో ముధోల్ మారు మోగింది. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ శోభయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు రామారావు పటేల్ శోభయాత్రలో పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి స్టెప్పులేసి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తుల కోసం ముస్లిం సోదరులు మజ్జిగతో పాటు తాగునీరు పంపిణీ చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని అన్నారు. ఏ మతమైన చెప్పేది సేవా మార్గం ఒక్కటే ఉత్తమమైనదని పేర్కొన్నారు. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముధోల్ సీఐ వినోద్ ఆధ్వర్యంలో ఎస్సై తిరుపతి, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, ఎంపిటిసి దేవోజి భూమేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ అనీల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పోతన్న యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న శ్రీనివాస్, తాటివార్ రమేష్, సోమనాథ్ పాటిల్, ధర్మపురి సుదర్శన్, సప్పటోళ్ల పోతన్న, ప్రకాష్, కదోళ్ల ఉమేష్, సతీష్ జెంబుల సాయి ప్రసాద్, సంజు పటేల్, జీవన్, నాయకులు సుందురోళ్ల బాబు, హిందూవాహిని కార్యకర్తలు, యువకఉలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

*హాజీపూర్, ప్రభాతవార్త*



శ్రీరామనవమి సందర్భంగా హాజీపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల ఉత్సవ విగ్రహాలను మండపంలో ఉంచి కళ్యాణం చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. కన్నుల పండుగ సాగిన శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేసవికాలం నేపథ్యంలో ప్రధాన ఆలయాల వద్ద భక్తుల కోసం సౌకర్యాలు కల్పించారు. పలు ఆలయాలలో హనుమాన్ మాలనదారులు భక్తులకు సేవలందించారు. జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగాయి. రాములోరి నామకరణం చేశారు. గుడిపేట్‌లో సర్పంచ్ లగిశెట్టి లక్ష్మీ-రాజయ్య సతీసమేతంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతరాముల కళ్యాణం మంత్రోత్సవాల బ్రాహ్మణోత్సవంలో పాల్గొని సీత రాముల కళ్యాణం మంత్రోత్సవాన్ని బ్రహ్మాండగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో రాముల వారి కళ్యాణ మహోత్సవంలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్ కుమార్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి



శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడ్తన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పిటిసి పూస్కూరి శిల్పా-శ్రీనివాసై రావు దంపతులు, సింగిల్ విండో చైర్మన్ మల్రాజ్ రామారావు దంపతులు ఈసందర్భంగా విజిత్ రావు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీని విస్తరించి తెలంగాణలో రైతులకు ఎలానైతే సంక్షేమ పథకాలను ఇచ్చారో అదేవిధంగా దేశంలో రైతులందరికి సంక్షేమ పథకాలను అందించాలని దేశ రాజకీయాల్లో రాణించాలని ఆ శ్రీరామచంద్రుని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాలు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. పలు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా హాజీపూర్ ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు చేపట్టారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:*



కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే కాలనీ రామాలయం, సర్‌సిల్క్ రాంమందిర్, ఎస్పీయం న్యూకాలనీ, గణేష్ మందిర్, త్రినేత్ర శివాలయం, ఈఎస్ఐ అభయాంజనేయ స్వామి ఆలయంలో మండలంలోని గన్నారం, భట్టుపల్లితో పాటు ఆయా ప్రాంతాల్లో శ్రీనామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సీతారాముల కళ్యాణాన్ని అంరంగవైభవంగా నిర్వహించారు. సర్‌సిల్క్ రాంమందిర్ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి ఇంటి నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు భాజాభజంత్రీలతో తీసుకొచ్చి సమర్పించారు. వేదం పండితులు కళ్యాణం నిర్వహించగా కళ్యాణంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి , జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమణి రుక్మిణి, కోనేరు సాంబయ్య ఉషా దంపతులు, కోనేరు నాగేశ్వర్‌రావు విజయ దంపతులు, కోనేరుచారిటబుల్‌ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ రాజేశ్వర్‌రావు, కట్ట ప్రసాద్ దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్ పల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భట్టుపల్లిలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం రూ. 5 లక్షలను కమిటి సభ్యులు అందజేశారు. అదే విధంగా గన్నారంలోని హనుమాన్ ఆలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంతో మజ్జిగ,పండ్లు, రామరసం భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటి సభ్యులు, హనుమాన్ భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## తిర్యాని రామాలయంలో నిర్వహిస్తున్న కళ్యాణమ హోత్సవం

*తిర్యాని, ప్రభాతవార్త;*



తిర్యాని మండలంలో గురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆయా ఆలయాల్లో శ్రీ సీతరామ కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక రామాలయంలో గిరిజన సాంప్రదాయ బద్ధంగా మహరాజ్‌లు శ్రీ సీతరామ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాగా తిర్యాని మండలంలో ప్రతి సవంత్సరం శ్రీరామ నవమిని పురస్కరించుకుని తిర్యాని రామాలయం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జాతర ఉత్సవాలను నిర్వహిస్తారు. మండలంలో నిర్వహించే అతి పెద్ద జాతర ఇదే కావడంతో తిర్యాని మండలంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలు కూడా భారిగా తరలి వస్తున్నారు. దీంతో మండల కేంద్రం జనసంద్రంగా మారింది. అలాగే తాండూరు, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, జైనూర్, కాగజ్‌నగర్ తదితర పట్టణాల నుండి వ్యాపారస్థులు వచ్చి జాతరలో దుకాణాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు క్రీడాపోటీలను నిర్వహించారు. అలాగే మండలంలోని తలండి, గంభీరావుపేట్, తదితర ఆలయాల్లో ఘనంగా సీతరామ కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. కాగా ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తిర్యాని ఎస్సై చుంచు రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*బోథ్, ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీరామ నవమి సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు పాల్గొన్నారు. అనంతరం సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. సీతారాముల మహోత్సవంలో భాగంగా రథాన్ని తింపుతూ భక్తిలో నిమగ్నమయ్యారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బిసి కులాల సంఘ భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం

*జన్నారం, ప్రభాతవార్త*



బిసి కులాల సంఘ భవనం కోసం ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్‌కు బిసి కులాల నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. గురువారం రోజున శ్రీ రామనవమి సందర్భంగా జన్నారం మండల బిసి కులాల కమ్యూనిటి హాల్ నిర్మాణానికి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కేటియించాలని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్‌కు వినతి పత్రన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి వెంటనే కలెక్టర్‌కు ప్రభుత్వ భూమిని చేసి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ రాయడంతో ఆమెకు కృతజ్ఞలు తెలియజేస్తూ శాలువాతో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు చంద్రయ్య, ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, పోనకల్ ఉప సర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఆడెపు లక్ష్మానారాయణ తదితరులు పాల్గొన్నారు.